నమస్తే తెలంగాణ
వరంగల్
10 | వరంగల్, మంగళవారం 18 ఫిబ్రవరి 2025 | WARANGAL

## అధినేతకు శుభాకాంక్షల వెల్లువ

తెలంగాణ ప్రదాత, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. సోమవారం ఆయన పుట్టినరోజును పురస్కరించుకొని ఉమ్మడి జిల్లా నేతలు హైదరాబాద్‌లో కలిసి 'హ్యాపీ బర్త్ డే సర్' అంటూ విషెస్ చెప్పారు. కలిసిన వారిలో శాసనమండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, మండ లి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, మండలి విప్ సత్యవతిరాథోడ్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు తక్కళ్లపల్లి రవీందర్‌రావు, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యేలు వినయ్‌భాస్కర్, రెడ్యానాయక్, శంకర్‌నాయక్, నరేందర్, కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు నాగుర్ల వెంకన్న, కేతిరెడ్డి వాసుదేవరెడ్డి ఉన్నారు.
















వరంగల్‌లోని పోచమ్మమైదాన్ సెంటర్‌లో మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో కేసీఆర్ కటౌట్‌కు క్షీరాభిషేకం చేస్తున్న శ్రేణులు



దేవరుప్పల : శ్రేణులతో కలిసి కేక్ కట్ చేస్తున్న ఎర్రబెల్లి దయాకర్‌రావు



దేవరుప్పల : మొక్క నాటుతున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి


# పండుగవోలె..

## ప్రియతమ నేతకు జనహారతి | ఉమ్మడి జిల్లాలో ఘనంగా కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలు

- కేక్‌లు కట్ చేసి.. పండ్లు, స్వీట్లు పంపిణీ
- మొక్కవోని దీక్షతో వృక్షార్చన
- రక్తదానం చేసిన అభిమానులు, కార్యకర్తలు
- నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలి
- ఆలయాల్లో పూజలు.. చర్చిలు, మసీదుల్లో ప్రార్థనలు
- పంట పొలాల్లో రైతుల సంబురాలు
- మళ్లీ కేసీఆర్ సారే రావాలంటూ ఫ్లెక్సీలు
- పాల్గొన్న మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ జిల్లా అధ్యక్షులు

*బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, అపర భగీరథుడు, హరితహారం సృష్టికర్త కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలను సోమవారం ఉమ్మడి జిల్లావ్యాప్తంగా పండుగలా నిర్వహించారు. వ్యవసాయాన్ని పండుగలా మార్చిన కేసీఆర్‌కు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైతులు పబ్బతి పట్టారు. ఊరూరా కేక్‌లు కట్ చేయడంతో పాటు హరితహారం స్ఫూర్తితో వృక్షార్చనలో పాల్గొని మొక్కలు నాటి సెల్ఫీలు దిగారు. కేసీఆర్ విగ్రహం, చిత్రపటాలు, ఫ్లెక్సీలకు పూలు, పాలతో అభిషేకం చేశారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆలయాలు, చర్చిలు, మసీదుల్లో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు, హోమాలు చేశారు. అలాగే దవాఖానలు, బస్టాండ్లు, వృద్ధ, అనాథాశ్రమాలు, పాఠశాలల్లో పండ్లు, స్వీట్లు పంచి అన్నదానం, రక్తదానం చేశారు. పంట పొలాల్లో సంబురాలు జరుపుకొన్నారు. 'కేసీఆర్ సారే కావాలి.. మళ్లీ కారే రావాలి' అంటూ ఫ్లెక్సీలు ప్రదర్శించి అభిమానం చాటుకున్నారు.*

**- నమస్తే నెట్‌వర్క్, ఫిబ్రవరి 17**



ములుగు జిల్లా భాగ్యతండాలోని కీమానాయక్ కుటుంబ సభ్యులతో పెద్ది సుదర్శన్‌రెడ్డి, కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు, నాగజ్యోతి, బీఆర్ఎస్ నాయకులు

జనగామ జిల్లా దేవరుప్పుల, పాలకుర్తి, వర్ధన్నపేట మండల కేంద్రాల్లో జరిగిన కేసీఆర్ జన్మదిన వేడుకల్లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొన్నారు. దేవరుప్పులలో మొక్కలు నాటడంతో పాటు కార్యకర్తలకు హెల్మెట్లు పంపిణీ చేసి బైక్ ర్యాలీ చేపట్టారు. పదేళ్లు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కాజీపేట చౌరస్తాలో నిర్వహించిన వేడుకలకు బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ హాజరయ్యారు. రాష్ట్ర సాధకుడు కేసీఆర్ అని, తెలంగాణతో ఆయనది పేగుబంధమని అన్నారు. వరంగల్ పోచమ్మమైదాన్ సెంటర్‌లో జరిగిన వేడుకల్లో నన్నపునేని నరేందర్ పాల్గొన్నారు. 72 కిలోల కేక్ కట్ చేయడంతో పాటు కేసీఆర్ భారీ కటౌట్‌కు పూలు, పాలతో అభిషేకం చేశారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని, ఆనాడు మరింత ఘనంగా వేడుకలను జరుపుకొందామన్నారు. ములుగు జిల్లా మల్లంపల్లి మండలంలోని భాగ్యతండాలో జరిగిన వేడుకలకు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతితో కలిసి పెద్ది సుదర్శన్‌రెడ్డి హాజరయ్యారు. కల్యాణలక్ష్మి పథకానికి స్ఫూర్తిగా నిలిచిన కీమానాయక్, కుమార్తె కల్పన దంపతులకు కొత్త బట్టలు అందజేయడంతో పాటు గ్రామంలోని మహిళలందరికీ చీరెలు పంపిణీ చేశారు. కేసీఆర్ పేరును తుడిచివేయడం ఎవరి తరం కాదన్నారు. ఆత్మకూరు మండలకేంద్రంలో చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు. ప్రజలు కాంగ్రెస్ బోగస్ హామీలు నమ్మి మోసపోయారని, మళ్లీ కేసీఆర్ కావాలని కోరుకుంటున్నారన్నారు. శాయంపేటలో జరిగిన వేడుకలకు గండ్ర వెంకటరమణారెడ్డి హాజరై మాట్లాడుతూ కేసీఆర్ పదేళ్ల పాలన స్వర్ణయుగమని, రాష్ట్ర ప్రజలకు ఆయనే శ్రీరామ రక్ష అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంతో పాటు కేసముద్రంలో బానోత్ శంకర్‌నాయక్ పాల్గొన్నారు. సాధించుకున్న రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాడని, కొత్త జిల్లాలు, మండలాలు ఏర్పాటు చేసి పాలనను ప్రజలకు చేరువ చేశారన్నారు.

## కేసీఆర్ మళ్లీ సీఎం కావడం ఖాయం

- తప్పు చేశామని ప్రజలు బాధ పడుతున్నరు
- కేసీఆర్ మళ్లీ రావాలని కోరుకుంటున్నరు
- రాష్ట్రానికి రేవంత్‌రెడ్డి కరువును తెచ్చిండు
- వాగులు, చెరువులు ఎడారిని తలపిస్తున్నయ్
- సాగు నీళ్లు లేక పంటలు ఎండుతున్నయ్
- అధినేత జన్మదిన వేడుకల్లో మాజీ మంత్రి ఎర్రబెల్లి

పాలకుర్తి/దేవరుప్పుల/వర్ధన్నపేట/కరీమాబాద్, ఫిబ్రవరి 17 : స్వరాష్ట్ర సాధకుడు, అభివృద్ధి ప్రదాత కేసీఆర్ త్వరలోనే సీఎం కావడం ఖాయమని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆయన పదేళ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఆనందంతో ఉన్నారన్నారు. రాష్ట్రం సాధించాక గోదావరిపై ప్రాజెక్టులతో వ్యవసాయాన్ని కేసీఆర్ సస్యశ్యామలం చేస్తే.. అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డి రాష్ట్రానికి కరువును తీసుకొచ్చి రైతులను అరిగోస పెడుతున్నాడని మండిపడ్డారు. సోమవారం ఆయన జనగామ జిల్లా పాలకుర్తి, దేవరుప్పుల, వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల కేంద్రాలతో పాటు నగరంలోని ఆర్టీఏ జంక్షన్ వద్ద నిర్వహించిన కేసీఆర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్‌లు కట్ చేయడంతో పాటు వృక్షార్చనలో భాగంగా మొక్కలు నాటి పండ్లు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. దేవరుప్పులలో కార్యకర్తలకు హెల్మెట్లు అందజేసి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాది కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారని, తాము కేసీఆర్‌ను ఓడించి తప్పు చేశామని బాధపడుతున్నారని, మళ్లీ ఆయనే రావాలని కోరుకుంటున్నారని అన్నారు. నీరుండీ రైతులకు అందించలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, వాగులు, చెరువులు, కుంటలు ఎడారిని తలపిస్తున్నాయన్నారు. యాసంగి పంటలు ఎండుతుంటే ఆనాటి నీళ్లు ఎటుపోయాయని రైతులు మొత్తుకుంటున్నారన్నారు. దేవాదుల నీరు వస్తుందని రైతులు నాట్లు పెడితే చుక్క నీరు ఇవ్వలేదని, కళ్ల ముందే పంటలు ఎండుతున్న రైతుల గోస కనిపించడం లేదా? అని రేవంత్‌ను ప్రశ్నించారు. పార్టీలో అడుగడుగునా అసమ్మతి రాజుకోవడంతో రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని నడపలేని పరిస్థితి ఉందని, ఇందుకు ఢిల్లీలో ఆయన చేసిన చిట్‌చాటే నిదర్శనమన్నారు. ప్రభుత్వంపై వ్యతిరేకత ఉండడంతోనే స్థానిక ఎన్నికలను వాయిదా వేస్తున్నారని ఎర్రబెల్లి తెలిపారు.



ఫాతిమానగర్‌లో మొక్క నాటి సెల్ఫీ దిగుతున్న మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి



నర్సంపేటలో మొక్క నాటుతున్న పెద్ది



శాయంపేట : కేక్ కట్ చేస్తున్న గండ్ర



ఆత్మకూరు : పండ్లు పంపిణీ చేస్తున్న చల్లా ధర్మారెడ్డి



పోచమ్మమైదాన్ : కేక్ కట్ చేస్తున్న నన్నపునేని నరేందర్



కేసముద్రం : కేక్ కట్ చేస్తున్న శంకర్‌నాయక్




కాటారం : వరి పంటలో కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు




దంతాలపల్లి : కేసీఆర్‌పై అభిమానంతో కల్లంలో 'హ్యాపీ బర్త్‌డే కేసీఆర్' అక్షర క్రమంలో మిర్చిని పేర్చి శుభాకాంక్షలు తెలుపుతున్న గున్నపల్లి గ్రామ రైతు



కరీమాబాద్ : హోమం చేస్తున్న కార్పొరేటర్ మరుపల్ల రవి



చిల్పూరు : కేసీఆర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



వేయిస్తంభాల ఆలయంలో పూజలు చేస్తున్న కార్యకర్తలు



జనగామలో రక్తదానం చేస్తున్న నాయకులు



యశ్వంతాపూర్ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో అమ్మవారికి 71 నిమ్మకాయల దండ వేస్తున్న రేఖ



హసన్‌పర్తి : దేవన్నపేటలో మాట్లాడుతున్న రాకేశ్‌రెడ్డి

## అన్నదాతను ఆగం చేస్తున్న కాంగ్రెస్

- భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర డిమాండ్
- రైతులతో కలిసి చలివాగు చెక్‌డ్యాం వద్ద నిరసన

టేకుమట్ల, ఫిబ్రవరి 17 : మానేరు, చలివాగులు ఎండిపోయి అన్నదాత ఆగమవుతుంటే అవగాహన లేని కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే కనీసం స్పందించడం లేదని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మండిపడ్డారు. డీబీఎం 38 కెనాల్, మానేరు, చలివాగుకు నీటిని విడుదల చేసి వేల ఎకరాల్లో సాగుచేస్తున్న పంట పొలాలను కాపాడి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని వెలిశాల-గుమ్మడవెల్లి మధ్యలోని చలివాగుపై ఎండిపోయిన చెక్‌డ్యాం వద్ద రైతులు, బీఆర్ఎస్ నాయకులు చేపట్టిన నిరసన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. వ్యవసాయంపై పూర్తి అవగాహన ఉన్న కేసీఆర్ వృథాగా సముద్రంలోకి వెళ్తున్న జలాలను బీడు భూములకు మళ్లించి సస్యశ్యామలం చేశారని, కానీ, కాంగ్రెస్ సర్కార్ వచ్చాక అన్నదాతలు అరిగోస పడుతున్నారన్నారు. తమ హయాంలో డీబీఎం 38 కెనాల్ ద్వారా చివరి ఆయకట్టుకూ నీరందించామని, ప్రస్తుతం కాల్వ మొత్తం ముళ్లపొదలతో నిండిపోయిందన్నారు. కాకతీయ కెనాల్ ద్వారా చలివాగులోకి నీటిని తరలించడంతో రెండు పంటలు సాగయ్యాయన్నారు. వెంటనే చలివాగులోని చెక్‌డ్యాం నింపాలని, డీబీఎం కెనాల్‌కు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని గండ్ర హెచ్చరించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తెలియక పెద్ద తప్పు చేశామని, ఫలితం అనుభవిస్తున్నామని, అప్పులు చేసి బావులు తవ్వించుకుంటున్నా చివరకు పంట చేతికి వస్తుందనేది నమ్మకం లేదన్నారు. త్వరలో మంచి రోజులు వస్తాయని గండ్ర వారికి ధైర్యం చెప్పారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సట్ల రవిగౌడ్, మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, బండెల నరేశ్, కార్మిక శాఖ మండలాధ్యక్షుడు నేరెళ్ల రామకృష్ణాగౌడ్, వెంకటేశ్వర్‌రెడ్డి, మహేశ్, ఆది రఘు, ఉమేందర్, అక్రం, రాజు, స్వామి, లక్ష్మణ్, చంద్రయ్య, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



రైతులతో కలిసి చలివాగు వద్ద నిరసన తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర

## తొర్రూరు కాంగ్రెస్‌లో వర్గపోరు

### బీఆర్ఎస్ వైపు బడా నేతల మొగ్గు

- ఇప్పటికే ఎర్రబెల్లితో రెండు సార్లు రహస్య భేటీ!
- ముఖ్య నేతలను ఎమ్మెల్యే పక్కన పెట్టడమే కారణమా?

*వర్గపోరుకు తోడు ఎమ్మెల్యే వైఖరి.. తొర్రూరు కాంగ్రెస్‌లో చిచ్చురేపుతోంది. అంతర్గత విభేదాలతో ఇప్పటికే పార్టీలో గందరగోళం నెలకొన్న పరిస్థితుల్లో కొందరు ముఖ్య నాయకులకు ఎమ్మెల్యే పక్కన పెట్టడంతో వారిలో అసంతృప్తి పెరుగుతోంది. ఎమ్మెల్యేను గెలిపించుకునేందుకు ఎంతో కష్టపడ్డా పార్టీలో ప్రాధాన్యం దక్కకపోవడంతో వారంతా కాంగ్రెస్‌ను వీడనున్నట్లు సమాచారం. ఇప్పటికే మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతో రెండు సార్లు భేటీ అయిన అసంతృప్త నేతలు త్వరలో బీఆర్ఎస్‌లో చేరేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది.*

- తొర్రూరు, ఫిబ్రవరి 17

వివరాలు 8వ పేజీలో..

